# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 162 | వరంగల్ | గురువారం, 12 మార్చి 2026 | పేజీలు : 02




# కడియం, దానంలపై స్పీకర్ క్లీన్ చిట్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్ పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్ తాజా తీర్పుతో మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ తెలంగాణ రాజకీయాల్లో గత కొంత కాలంగా ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ తెరదించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేస్తూ, వీరికి క్లీన్ చిట్ ఇచ్చారు. వీరిద్దరూ అధికారికంగా పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని, ఈ కారణంగా వారిపై అనర్హత వేటు వేయలేమని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు.ఈ అంశంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కోర్టు విచారణకు ముందు బుధవారం ఈ వ్యవహారంపై స్పీకర్ తన విచారణను ముగించి, తీర్పులను వెలువరించారు. దానం, కడియంలతో పాటు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం గమనార్హం. ఫిర్యాదుదారులు సమర్పించిన ఆధారాలు వారిని అనర్హులుగా ప్రకటించడానికి సరిపోవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అయితే, స్పీకర్ నిర్ణయంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## వేం నరేందర్ రెడ్డితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడిగా విజయవంతంగా సేవలు అందించి రాష్ట్ర అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# ప్రాజెక్టులకు భూ సేకరణ చేయాలి

- **ఆర్అండ్ఆర్ కమిషనర్ కె.శివకుమార్ నాయుడు**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా లో దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులకు అవసరమైన భూ సేకరణ కు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అర్ అండ్ కమీషనర్ కె. శివకుమార్ నాయుడు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా.... బుదవారం మీని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలోని దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతి పై ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె. శివకుమార్ నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదుల ప్రాజెక్టు, గౌరవెల్లి, తపాస్పల్లి, అశ్వారావుపల్లి, ఆర్.ఎస్. ఘన్పూర్, రిజర్వాయర్ పూర్తి చేయుటకు తీసుకున్న చర్యలు...అలాగే ఇంకా ఏమైనా భూ సేకరణ చేయాల్సి ఉన్నదని కమీషనర్ ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చేయుటకు త్వరతగతిని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు, రిజర్వాయర్ మ ఇతర ప్రాజెక్టులకు రిక్విజేషన్ ఇచ్చిన వాటికి సర్వేలు చేసి పెగ్ మార్కింగ్ ను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇట్టి పనులు పురోగతి పై క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కమీషనర్ తెలిపారు. ప్రాజెక్టుల కు ఇంకా అదనంగా అవసరమైతే రిక్విజేషన్ ను భూమి సేకరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కమార్ ఝా మాట్లాడుతూ... భూ సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులు కెనాల్స్, రిజర్యాయర్ పనులలో పురోగతిని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. పనులను త్వరితగతిని పూర్తి చేయుటకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ బి. సీతారామ్ , EE లు , DEలు, AE లు, రెవెన్యూ శాఖ అధికారులు, ల్యాండ్ అండ్ సర్వే శాఖల అధికారులు, SDC unit 1 &2 అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గోదావరి ఇసుక పేరుతో అక్రమ దందా!



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఇసుక అక్రమ దందా జోరుగా కొనసాగుతోంది. మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ఇటీవల కాలంలో కొత్తగా గోదావరి ఇసుక పేరుతో పలువురు ఈ అక్రమ వ్యాపారానికి తెరలేపారు. ఇష్టానుసారంగా నిలువ చేసి అమ్ముకుంటూ అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. బహిరంగ ప్రదేశంలో డంపులుగా నిల్వ చేసి మరి ఈ వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ విషయంపై ఓ రెవెన్యూ అధికారిని వివరణ కోరగా తమ దృష్టికి రాలేదన్నారు. అన్ని రకాల అనుమతులు ఉండాలని, లేనిచో చర్యలు తప్పవని తెలిపారు

# జనగామ జిల్లాలో తహసీల్దార్ల బదిలీ

**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లా వ్యాప్తంగా ఒకేసారి తహసీల్దార్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెంటనే విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు జారీ చేశారు. ఈసారి మొత్తం 13 మంది తహసీల్దార్ లు బదిలీలు బదిలీ అయ్యారు. డి.స్వప్న కలెక్టర్ అఫిస్ నుండి స్టేషన్ ఘనపూర్, డి.వెంకటేశ్వర్లు స్టేషన్ ఘనపూర్ నుండి కలెక్టర్ అఫిస్ సూపరిండెంట్, పి. శ్రీనివాసరెడ్డి ఆర్డిఓ ఆఫీస్ నుండి జాఫర్ గడ్, ఏ.ఆండాలు కలెక్టర్ ఆఫీసు నుండి లింగాల ఘనపూర్, ఎన్. చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్ ఆఫీసు నుండి డిపిఏ ఆర్డిఓ ఆఫీస్, పి .రవీందర్ లింగాల గణపురం నుండి ఎస్ డి సి యూనిట్ 1, మోసిన్ జనగామ నుండి తరిగొప్పుల, ఎం. మహిపాల్ రెడ్డి తరిగొప్పుల నుండి జనగామ, బి.రాజేష్ జాఫర్ గడ్ నుండి రఘునాథపల్లి, ఫణి కుమార్ రఘునాథపల్లి నుండి సూపరిండెంట్ కలెక్టర్ ఆఫీస్, సిహెచ్. రజిత ఎస్. డి. సి యూనిట్ 1 నుండి సూపరిండెంట్ కలెక్టర్ ఆఫీస్, చంద్రమోహన్ కొడకండ్ల నుండి సూపరిండెంట్ కలెక్టర్ ఆఫీస్, అనిల్ బాబు దేవరుప్పుల నుండి కొడకండ్లకు బదిలీ అయ్యారు.

# హైదరాబాద్‌లో పాలకుర్తి వాసి మృతి



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీకాంత్(27) హైదరాబాదులో మృతి సంఘటన గురువారం చోటుచేసుకుంది. అతను కొన్ని సంవత్సరాలుగా సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వివాహం కాగా ఓ బిడ్డ కూడా ఉంది. అందరితో కలుపుకొని ఉండే ఆయన భాగ్యనగరంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన పాలకుర్తి వాసులను తీవ్రంగా కలిసి వేసింది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గతంలో ఆయన తండ్రి కూడా మరణించడంతో నలుగురు అయ్యో అంటూ కంటతడి పెట్టుకున్నారు.



# లక్ష్యం ఉంటేనే విజయం



**దేవరుప్పల, మన చౌరాస్తా :** లక్ష్యం ఉంటేనే విజయం తథ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను పరిశీలించారు. 6, 8, 9, 10వ తరగతి గదుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని గమనించి, విద్యార్థులతో మాట్లాడారు. పది విద్యార్థుల చదువు స్థాయిని తెలుసుకునేందుకు పాఠ్యాంశాలపై కొన్ని ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరీక్షించారు. అలాగే గణితం, జీవ శాస్త్ర పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులు బోధనను మరింత సమర్థమంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు, పరిశుభ్రత వంటి సదుపాయాలను కూడా పరిశీలించారు. పరీక్షలు సమీపించిన నేపథ్యంలో విద్యార్థులు పాఠ్యాంశాలను ప్రతిరోజూ ఖచ్చితంగా చదువుతూ, లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341